ముగిసిన అఖండ హరినామ సప్తాహం

కోటగిరి, మే 29 : మండలంలోని ఎత్తొండలో హనుమాన్ ఆలయ ఆవరణలో కొనసాగుతున్న అఖండ హరినామ సప్తాహం బుధవారంతో ముగిసింది. వేదపండితులు పాల్గొని భక్తిపై ప్రజలకు ప్రవచనాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

ఖలీల్‌వాడి, మే 29 : జిల్లాకేంద్రంలోని అయ్యప్ప స్కానింగ్ సెంటర్‌లో జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినియోగదారుల మండలి ప్రతినిధులు జిల్లా వైద్యారోగ్య శాఖ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శ్రీనివాస్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. అయ్యప్ప స్కానింగ్ సెంటర్‌తోపాటు నిజామాబాద్‌లో అనుమతులు లేకుండా దవాఖానకు అనుబంధంగా నిర్వహిస్తున్న స్కానింగ్ సెంటర్లపై అధికారులు తనిఖీలు చేపట్టాలని కోరారు. అయ్యప్ప సెంటర్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులు వినియోగదారుల మండలి రాష్ట్ర కమిటీకి scpconsumer@gmail.com, 9440328239 వాట్సాప్ నంబర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పెందోట అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, సంయుక్త కార్యదర్శులు మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్ పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, ఎలక్ట్రీషియన్ శిక్షణ ప్రారంభం

డిచ్‌పల్లి, మే 29 : ఎస్‌బీఐ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ – డిచ్‌పల్లి ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, ఎలక్ట్రీషియన్ శిక్షణ బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగాసంస్థ డైరెక్టర్ సుంకం శ్రీనివాస్ మాట్లాడుతూ.. 30 రోజుల పాటు శిక్షణ ఇస్తామని అన్నారు. శిక్షణ అనంతరం బ్యాంకుల రుణాలు ఇప్పిస్తామని బ్యాంకు సిబ్బంది తెలిపారు.

ఇంటింటికీ వెళ్లి ఇంటర్‌లో ప్రవేశాలు

ధర్పల్లి (సిరికొండ), మే 29 : ధర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని కోరుతూ అధ్యాపకులు బుధవారం అడ్మిషన్ డ్రైవ్ చేపట్టారు. మండలంలోని రేకులపల్లి గ్రామంలో బుధవారం పర్యటించి విద్యార్థుల ఇండ్ల వద్దకు వెళ్లి అడ్మిషన్లు స్వీకరించారు. కళాశాలలో ఉన్న గ్రూపులు, కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు.

'డబుల్' ఇండ్ల వద్ద ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం'

వినతిపత్రం అందజేస్తున్న డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారులు

ఇందల్వాయి, మే 29 : మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నివాస ప్రజలు ఎంపీడీవో అనంతరావుకు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. డబుల్ బెడ్‌రూమ్ వద్ద కరెంట్ సౌకర్యం, డ్రైనేజీ, తాగునీటి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. విద్యుత్ సౌకర్యం సరిగ్గా ఏర్పాటు చేయకపోవడంతో విద్యుత్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని పేర్కొన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక ఈగలు, దోమలు వృద్ధి చెంది అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని, సమస్యలను పరిష్కరించాలని కోరారు.

మట్టిని తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

కోటగిరి, మే 29 : పొతంగల్ మండలంలోని చేతన్‌నగర్ శివాలయ సమీపంలో నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్, హిటాచీ వాహనాన్ని పట్టుకున్నట్లు తహసీల్దార్ మల్లయ్య తెలిపారు. మట్టి టిప్పర్‌ను కోటగిరి పోలీసులకు అప్పగించామని, హిటాచీ వాహనానికి చైన్ టైర్లు ఉండడంతో సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

బోరుమోటరుకు మరమ్మతు

ఆర్మూర్‌టౌన్, మే29: పట్టణంలోని రెండో వార్డులో బోరు మోటరు చెడిపోవడంతో కౌన్సిలర్ ఖాందేశ్ సంగీత స్పందించి బుధవారం మరమ్మతు చేయించారు. విషయాన్ని చెప్పిన వెంటనే స్పందించిన కౌన్సిలర్ సమస్యను పరిష్కరించారని కాలనీవాసులు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నవీపేట, మే 29: మండలకేంద్రంలోని బస్టాండ్‌లో బుధవారం సుమారు 40 ఏండ్ల వయస్సు ఉన్న వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపారు. మృతుడి ఒంటిపై లైట్ ఎరుపు రంగు లైనింగ్‌షర్టు, ప్యాంట్ ధరించి ఉన్నట్లు చెప్పారు. కాలికి పుండు ఉందని అన్నారు. కాంట్రోల్ ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించి, కేసుదర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

రూ.రెండు కోట్లతో వ్యక్తి పరారీ

ఆర్మూర్‌టౌన్, మే 29: మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో ఓ వ్యక్తి సుమారు రూ.రెండు కోట్లతో పరారీ కాగా బాధితులు లబోదిబోమంటున్నారు. పదేండ్లుగా పెర్కిట్‌లో కుటుంబంతో నివసిస్తూ కిరాణా వ్యాపారంతోపాటు చిట్టీలు నడిపేవాడు. పలువురు చిట్టీలు వేయగా మరికొందరు అప్పులు సైతం ఇచ్చారు. సుమారు రూ.రెండు కోట్ల వరకు అప్పులు ఉండడంతో ఆ వ్యక్తి ఎవరికీ చెప్పకుండా నాలుగు రోజుల క్రితం కుటుంబంతో సహా పారిపోయినట్లు తెలిసింది. ఈ విషయమై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

కోటగిరిలో విత్తనాల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారులు, ఎస్సై సందీప్

కాలూర్‌లో రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయాధికారిణి హీరాజాదవ్

- అధికారులు, పోలీసుల హెచ్చరిక
- పలు గ్రామాల్లో విత్తనాల దుకాణాల తనిఖీ

కోటగిరి/ ధర్పల్లి (సిరికొండ)/ డిచ్‌పల్లి/ సారంగపూర్ / వర్ని / చందూర్/ మోర్తాడ్/బాల్కొండ/ఏర్గట్ల/మాక్లూర్/బోధన్ రూరల్, మే 29 : ప్రభుత్వం సూచించిన విత్తనాలను ఎమ్మార్పీకే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వ్యవసాయాధికారులు, పోలీసులు అన్నారు. జిల్లాలోని పలు గ్రామాల్లో అధికారులు, పోలీసులు విత్తనాలు, ఎరువుల దుకాణాలను బుధవారం తనిఖీ చేశారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు రసీదులను తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. పలు గ్రామాల్లో వ్యవసాయాధికారులు విత్తనాల ఎంపికపై రైతులకు అవగాహన కల్పించారు.

కోటగిరి మండలకేంద్రంలోని విత్తనాల దుకాణాలను ఎస్సై సందీప్, మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరావు తనిఖీ చేశారు. గ్రామచావిడి వద్ద రైతులకు విత్తనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈవో ఆస్మాబేగం, గౌస్, సందీప్ పాల్గొన్నారు.

ధర్పల్లి మండలంలోని రామడుగు, కొండాపూర్, చీమన్‌పల్లిలో వానకాలం సీజన్‌లో పంటల రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విత్తనాలపై ఏఈవోలు కృష్ణారెడ్డి, శివాణి, శ్రీకాంత్ అవగాహన కల్పించారు.

డిచ్‌పల్లి మండలంలోని బర్ధిపూర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో విత్తనాలను వ్యవసాయ అధికారిణి అనిత, రూరల్ ఏడీఏ ప్రదీప్ తనిఖీ చేశారు. ప్యాక్ చేసి ఉన్న నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలని, ఎరువులు కూడా అవసరం మేరకే వాడాలని రైతులకు సూచించారు. సొసైటీ పరిధిలో 416 బస్తాల జీలుగ విత్తనాలను రైతులకు అందజేశామని పీఏసీఎస్ చైర్మన్ కొసరాజు రామకృష్ణ తెలిపారు. వారి వెంట మండల వ్యవసాయాధికారి రాంబాబు, ఏఈవోలు అశ్రిత, వంశీకృష్ణ, రూపేశ్ పాల్గొన్నారు.

సారంగాపూర్‌లోని ఓ ప్రైవేట్ సీడ్ కంపెనీలో నార్త్ జోన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేశ్‌కుమార్, మండల వ్యవసాయాధికారి హీరాజాదవ్ తనిఖీలు చేశారు. రిజిస్టర్లను పరిశీలించారు.

వర్ని మండలకేంద్రంలోని గ్రోమోర్ కేంద్రంతో పాటు చందూర్‌లోని పలు విత్తనాల దుకాణాలను వర్ని ఎస్సై కృష్ణకుమార్, మండల వ్యవసాయ అధికారి నగేశ్‌రెడ్డి తనిఖీ చేశారు. విత్తనాలు, ఎరువులను వారు పరిశీలించారు.

జక్రాన్‌పల్లి మండల పరిధిలోని విత్తన కంపెనీలు, దుకాణాల్లో మండల వ్యవసాయాధికారిణి దేవిక.. పోలీసులతో కలిసి తనిఖీలు చేశారు. నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ధర్పల్లి మండలకేంద్రంలోని రైతువేదిక భవనంలో విత్తనాలు ఎరువులు, పురుగుల మందు షాపుల డీలర్లతో రూరల్ ఏడీఏ ప్రదీప్‌కుమార్ బుధవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నకిలీ విత్తనాలు అమ్మవద్దని సూచించారు. సమావేశంలో ఇన్‌చార్జి ఏవో వెంకటేశ్, ఏఈవోలు పాల్గొన్నారు.

ఏర్గట్లలోని ఓ దుకాణంలో విత్తనాల బ్యాగును పరిశీలిస్తున్న ఎస్సై మచ్చేందర్‌రెడ్డి

బాల్కొండ మండలం బోదేపల్లిలో భీమ్‌గల్ డివిజన్ ఏడీఏ కాంపాటి మల్లయ్య రైతులకు విత్తనాలపై అవగాహన కల్పించారు. విత్తనాలు కొనుగోలు చేసిన అనంతరం రసీదు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. వన్నెల్(బీ)లోని విత్తన షాపును తనిఖీ చేశారు. ఆయన వెంట ఏఈవో నిహారిక ఉన్నారు.

కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్‌షాపులను ఎస్సై రాజశేఖర్, ఏవో అబ్దుల్‌మాలిక్ తనిఖీ చేశారు. గడువు ముగిసిన విత్తనాలు, నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారివెంట ఏఈవో రమేశ్ ఉన్నారు. మోర్తాడ్ మండలం సుంకెట్ గ్రామంలో విత్తనాల కొనుగోలు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏవో లావణ్య, ఏఈవోలు రంజిత్, మోహన్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల మండల కేంద్రంలోని పలు విత్తనాలు, మందుల దుకాణాలను ఎస్సై మచ్చేందర్‌రెడ్డి వ్యవసాయాధికారులతో కలిసి తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏఈవో సాయిసచిన్, పోలీస్ కానిస్టేబుల్ రఘు తదితరులు పాల్గొన్నారు. వేల్పూర్ మండలంలో వ్యవసాయ శాఖ, పోలీసుశాఖ అధికారులు మండలంలోని విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నర్సయ్య, ఎస్సై వినయ్ పాల్గొన్నారు. మాక్లూర్ మండల కేంద్రంతోపాటు మాదాపూర్‌లో ఎరువులు, విత్తనాల షాపులను ఏవో పద్మ తనిఖీ చేశారు. సాలూరా మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులను బోధన్ రూరల్ సీఐ నరేశ్.. వ్యవసాయశాఖ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఆయన వెంట బోధన్ రూరల్ ఎస్సై నాగ్‌నాథ్, వ్యవసాయశాఖ అధికారి సాయిలు ఉన్నారు.

పాల్దా సొసైటీ చైర్మన్‌గా కౌలాస్ శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక

సారంగాపూర్, మే 29 : మండలంలోని పాల్దా సొసైటీ చైర్మన్ తిర్మన్‌పల్లి నివాసి, ప్రస్తుత వైస్‌చైర్మన్ కౌలాస్ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాలుగేండ్ల క్రితం సొసైటీ ఎన్నికల సందర్భంగా పాల్దా, తిర్మన్‌పల్లి, కొండూర్ గ్రామాలకు చెందిన పెద్దమనుషులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో పోటీతత్వం లేకుండా సొసైటీ చైర్మన్‌ను ఎన్నుకునే విషయమై ఒప్పందం జరిగింది. ముందుగా పాల్దాకు చెందిన మాధవ్‌రెడ్డి, అనంతరం ఆకులకొండూర్‌కు చెందిన జితేందర్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి రెండేండ్ల చొప్పున పదవిలో కొనసాగారు. ఏడాది కాలం చైర్మన్ పదవి కోసం సహకార శాఖ అధికారులు చైర్మన్ ఎన్నిక ప్రక్రియను నిర్వహించారు. ఎన్నికల అధికారి దేవకళ.. చైర్మన్ పదవి కోసం సహకార శాఖ నిబంధనల మేరకు బుధవారం నామినేషన్ స్వీకరణ చేపట్టారు. కౌలాస్ శ్రీనివాస్ ఒక్కరే నామినేషన్ వేయడంతో చైర్మన్‌గా ఎన్నికైనట్లు వెల్లడించారు.

భార్య కాపురానికి రావడం లేదని ఆత్మహత్య

డిచ్‌పల్లి, మే 29 : భార్య కాపురానికి రావడం లేదని మండలంలోని మెంట్రాజ్‌పల్లికి చెందిన మగ్గిడి రాజు మంగళవారం రాత్రి పురుగుల మందు తాగాడు. ఎస్సై మహేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మగ్గిడి రాజుకు, తన భార్యకు గొడవకావడంతో రెండేండ్ల క్రితం పిల్లలతో పుట్టింటికి వెళ్లింది. అప్పటినుంచి మగ్గిడి రాజు ఒక్కడే ఇంట్లో ఉన్నాడు. జీవితంపై విరక్తితో పురుగుల మందు తాగాడు. చికిత్స కోసం జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించగా.. బుధవారం మృతిచెందాడు. మృతుడి తల్లి మగ్గిడి పోసాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ఇంటింటికీ మిషన్ భగీరథ నీరు అందించాలి

మండల సభలో సభ్యుల డిమాండ్

నందిపేట్, మే 29: ఇంటింటికీ మిషన్ భగీరథ నీరు అందించాలని మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు డిమాండ్ చేశారు. మండల సర్వసభ్య సమావేశం బుధవారం మండల పరిషత్ అధ్యక్షుడు వాకిడి సంతోష్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.. అయిలాపూర్ గ్రామంలో వందల సంఖ్యలో మిషన్ భగీరథ నళ్లాలు బిగించాల్సి ఉందని, ఎందుకు బిగించడం లేదని సొసైటీ చైర్మన్ మీసాల సుదర్శన్ ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ గంగారాంను, ఏఈలను నిలదీశారు. మండల కేంద్రంలోని 630 సర్వే నంబర్‌లో ఉన్న ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయని రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ సభ్యురాలు అరుణ ఫిర్యాదు చేశారు. ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించాలని కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ హుస్సేన్ ఆర్టీసీ అధికారులను కోరారు. ఎత్తిపోతల పథకాల పంప్‌హౌస్‌ల వద్ద ట్రాన్స్‌ఫార్మర్ల కాపర్ కాయల్స్ చోరీకి గురవుతున్నాయని, ఎత్తిపోతల కమిటీలు వాచ్‌మెన్‌లను నియమించుకోవాలని ఏఈ ప్రవీణ్ కోరారు. ఎంపీపీ మాట్లాడుతూ ఇది తమకు ఆఖరు సమావేశమని, తమ పదవీకాలం ముగుస్తోందని అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ ఎంతో సహకరించి మండల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్ రావ్, తహసీల్దార్ ఆనంద్‌కుమార్, ఎంపీవో కిరణ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ వాకిడి సంతోష్ రెడ్డి

సమావేశానికి ఆలస్యంగా అధికారులు

మాట్లాడుతున్న బాల్కొండ ఎంపీపీ లావణ్య

బాల్కొండ, మే 29: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లావణ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారులు ఆలస్యంగా రావడంతో సమావేశం ఆలస్యంగా ప్రారంభించారు. గ్రామాల్లోని సమస్యలపై సభ్యులు చర్చించారు. అధికారులు తమ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులపై చదివి వినిపించారు. ఎంఈవో మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఫలితాల్లో బాల్కొండ మండలం ఉత్తమ ఫలితాలు సాధించిందని తెలిపారు. మండలంలో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనుల వివరాలను అధికారులు వెల్లడిస్తుండగా సభ్యులు నిలదీశారు. ఎంపీపీ, ఎంపీటీసీలకు సమాచారం లేకుండా అమ్మ ఆదర్శ పాఠశాల పనులను కేటాయించడం ఏమిటని ఎంపీటీసీ రాంరాజ్‌గౌడ్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఫయాజ్ ప్రశ్నించారు. మండల కేంద్రంలో డబుల్ రోడ్డుపై తరుచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ఆర్‌అండ్‌బీ అధికారులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సభ్యులు కోరారు. సమావేశంలో ఎంపీడీవో విజయ భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ వినోద్, ఎంపీవో వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇందూరు కవులకు సన్మానం

కాసర్ల నరేష్‌ను సన్మానిస్తున్న సారస్వత పరిషత్ ప్రతినిధులు

సుభాష్‌నగర్ / ఆర్మూర్ టౌన్, మే 29 : తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో కొనసాగుతున్న రాష్ట్రస్థాయి బాల సాహిత్య సమ్మేళనంలో నిజామాబాద్ జిల్లా కవులను బుధవారం ఘనంగా సత్కరించారు. ప్రముఖ కవయిత్రి శారదా హన్మాండ్లు, జిల్లా బాల సాహిత్య వేదిక అధ్యక్షుడు కాసర్ల నరేశ్‌రావును పరిషత్ అధ్యక్షుడు ఎలూరి శివారెడ్డి, పూర్వ ప్రభుత్వ సలహాదారుడు కేవీ రమణాచారి, దాసరి వెంకట రమణ, గరిపల్లి అశోక్ పరిషత్ కార్యదర్శి చెన్నయ్య, మొలక పత్రిక సంపాదకులు సూరి తదితరులు సన్మానించారు. బడిలో తెలుగు భాష చర్చాగోష్ఠిలో శారదా హన్మాండ్లు ప్రసంగం చేయగా.. భాషా సాహిత్య వైభవం పుస్తక రూపకల్పనలో కాసర్ల నరేశ్‌రావు చేసిన సేవలను గుర్తించి సన్మానించినట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లాకవులు చింతల శ్రీనివాస్‌గుప్తా, కైరంకొండ బాబు, బాలసాహిత్య పరిశోధకుడు సిరిపురం సురేందర్, మంధని ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు కోకిల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-All

శుభవార్త

★నిరుద్యోగ యువతి, యువకులకు జీవితంలో ఆర్థికంగా స్థిరపడే గొప్ప వ్యాపార అవకాశం కలదు. ఆసక్తి గల వారు వెంటనే సంప్రదించండి: సెల్: 9059962194.
NTK-311380

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అల్ప్రాజోలం పట్టివేత

- ముగ్గురు నిందితుల అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

వివరాలను వెల్లడిస్తున్న ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి

వినాయక్‌నగర్, మే 29 : కల్తీ కల్లు తయారీకి వినియోగించే అల్ప్రాజోలాన్ని రవాణా చేస్తుండగా ఎక్సైజ్ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. మొత్తం ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయంలో నిజామాబాద్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి బుధవారం వెల్లడించారు. కామారెడ్డి జిల్లా పరిధిలోని గాంధారి వద్ద అనుమానాస్పదంగా వెళ్తున్న వ్యక్తిని తనిఖీల్లో పట్టుకున్నట్లు తెలిపారు. సదరు వ్యక్తి నుంచి 1,250 గ్రాముల అల్ప్రాజోలం స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. దీని విలువ రూ.12.05 లక్షలు ఉంటుందని చెప్పారు. సదరు నిందితుడిని విచారించగా తనతోపాటు మరో ఇద్దరు ఉన్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలిపాడు. కామారెడ్డితో పాటు మరో ప్రాంతంలో అధికారులు దాడి చేసి మొత్తం ముగ్గురు వ్యక్తులు దడిగె శేఖర్ గౌడ్, ఆకుల భైరాగౌడ్, రాఘవల్లి ప్రసాద్‌గౌడ్‌పై కేసులు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. నిందితుల నుంచి ఓ బైక్, మూడు సెల్‌ఫోన్ల స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. దాడుల్లో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రబాబునాయక్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు స్వప్న, వెంకటేశ్, ఎస్సై నరసింహాచారి పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా విద్యుత్ శాఖ అధికారులను నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని విద్యుత్ భవన్‌లో బుధవారం సన్మానించారు. ఉత్తమ సేవలు అందిస్తున్న వారికి సన్మానించినట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు.
– ఖలీల్‌వాడి, మే 29

ఆలయ నిర్మాణ పనులను సకాలంలో పూర్తిచేస్తాం

కోటగిరి అయ్యప్ప ఆలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న స్థపతి మోతీలాల్

కోటగిరి, మే 29 : మండలకేంద్రంలో నిర్మాణ దశలో ఉన్న అయ్యప్ప, సాయిబాబా ఆలయ నిర్మాణ పనులు అక్టోబర్ 15వ తేదీలోగా పూర్తి చేసేందుకు కృషిచేస్తామని యాదాద్రి స్థపతి డాక్టర్ మోతీలాల్ అన్నారు. కోటగిరిలో నిర్మాణంలో ఉన్న అయ్యప్ప, సాయిబాబా ఆలయ నిర్మాణ పనులను ఆయన బుధవారం పరిశీలించారు. ఆలయ ఆవరణలో ఉప ఆలయాల నిర్మాణం కోసం ముగ్గు పోశారు. ఆయన వెంట విఠల్‌రావు గుప్తా, దిషాంత్, బర్ల సత్యం, పి.సాయిలు తదితరులు ఉన్నారు.

యూనిఫామ్ కుట్టుకేంద్రాలు ప్రారంభం

సారంగాపూర్, మే 29 : విద్యార్థులకు యూనిఫామ్‌లను కుట్టి ఇచ్చేందుకు గాంధీనగర్, కొత్తపేట గ్రామాల్లో కుట్టుకేంద్రాలను ఐకేపీ ఏపీఎం మహేశ్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థుల యూనిఫామ్‌లను కుట్టే పనిని మహిళా సంఘాల సభ్యులకు అప్పగించామని ఆయన తెలిపారు. మండలంలోని 29 పాఠశాలలకు చెందిన 1900 మంది విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్‌లు కుట్టించే ప్రక్రియ ప్రారంభించామని, సకాలంలో యూనిఫామ్‌లు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీసీలు సంతోష్, సుజాత, వీణారాణి, వీవో అధ్యక్షులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

వర్ని, మే 29 : వర్ని ఎంపీపీ మేక శ్రీలక్ష్మీ వీర్రాజు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా కొనసాగింది. అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి ప్రశ్నించాల్సిన సభ్యులు.. కొన్ని ప్రశ్నలు అడిగి మమ అనిపించారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు బర్దావల్ హరిదాస్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ సాయిలు, అధికారులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణకు కృషిచేయాలి

మోపాల్ (ఖలీల్‌వాడి), మే 29 : హరితహారం మొక్కల సంరక్షణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని మండలంలోని మోపాల్ ఎంపీడీవో లింగం అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో బుధవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. అనంతరం కంజర గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా కొనసాగుతున్న పనులను పరిశీలించారు.

ఏడుగురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

డిచ్‌పల్లి, మే 29 : మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన ఏడుగురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేశ్ బుధవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి గ్రామానికి చెందిన ఏడుగురు అదే గ్రామానికి చెందిన దళితుడు గుండా గంగాభూషణ్ ఇంటికి వెళ్లి అకారణంగా కులం పేరుతో దూషిస్తూ, అతడి కుటుంబీకులపై దాడి చేశారు. దీంతో బాధితుడు గంగాభూషణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉపాధ్యాయుల 'బడిబాట'

విద్యార్థులతో ఉపాధ్యాయులు

ముప్కాల్, మే 28: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం బుధవారం నిర్వహించారు. బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో బడిబాట కొనసాగింది. మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ముప్కాల్ ప్రధానోపాధ్యాయుడు గంగారాం, ఉపాధ్